# కర్టెన్ లెక్చరర్స్ (2)

ఏవండీ ఎందుకలా మంచం నడు వెక్కి-కూర్చున్నారు? దిగాలుపడి-ఏడుస్తున్నారేమోనని నాగుండె బేజారెత్తిపోయింది. ఏమిటి? పరీక్ష పోయిందా - డిపార్టుమెంటు పరీక్ష - పోతే పోయిందిలెండి. ఊరుకో-కండి? నిక్షేపంలా పెరుగు గారెలు చేసి పెడతాను. తింటూ కూర్చుని పరీక్ష పోయిన దుఃఖం మర్చిపొండి. అయినా మీ ఒడ్డూ పొడుగూ వంశం బోగట్టా అంతా తెలిసి ఉద్యోగంలో చేర్చుకున్నాక మళ్ళీ ఈ పరీక్షలెందుకుకండి? ఆమధ్యన హాపీస రొచ్చాడూ అంటూ

బుట్టెడు పళ్ళు పూలదండలూ ఒడియాలు అప్పడాలు నేస్ కేఫ్ డబ్బా- జాడీడు ఆవకాయ. సిగరెట్టు టిన్నులు లేతతమలపాకులు పుచ్చుకు వెన క్కాలే పరుగెట్టారుకదా-మిమ్మల్నే ఫేలు చేశాడూ? హూఁ అయినా పెళ్ళి చూపుల్లాగ - ఈ తంతెందుకండీ మధ్య మధ్యన. నాకు తెలీకడు గుతాను.

అబ్బ మీ మగాళ్ళు ఏం చిన్నపిల్లలండీ! మీకు కళ్ళల్లో నీళ్ళు తిరుగుతున్నాయి. నే చూశ్శేను బాబూ - కాశ్మీరు శాలువా తెచ్చి కప్పేదా! చిలకలూ. మావిడికాయలూ కుట్టిన శాలువా అంచులకేసి చూస్తూ జరిగినదంతా మర్చిపోండి. ఇంక్రిమెంటు పోతుందా - ఆ ఇంక్రి మెంటేదో నేనిచ్చుగుంటాను. సరా - నేను పరీక్ష పెడతానుగా-అం దులో ప్యాసవుదురుగాన్లెండి. గొడవ చెయ్యకండి. బాబ్బాబు మీకు పుణ్య ముంటుంది. రేపు పొద్దున్నే కొంపమునిగినట్టు మీ ఫ్రెండ్సంతా చూడ్డాని కొస్తారు. ఆ పరీక్ష ప్యాసయితే మీకు పెద్ద ఉద్యోగం వచ్చేదా- పెద్ద ఉద్యోగం చేస్తారు. రూపాయలు తెచ్చి నా వళ్ళో పోస్తారు. ఎందు కొచ్చిన మాటల్లెండి! సినిమాలకు- సిగరెట్లకు, కాఫీహోటళ్ళకు. లాండ్రీ లకు పోసెయ్యడానికేగా ఎంతడబ్బు వచ్చినా-అదేమిటి ఇంటికప్పుకేసి అలా చూస్తున్నారు. నిలువు గుడ్లేసుకుని....ఛఛ!! ఇంత బెంబేలు పడి పోతే ఎలా? రేపొద్దున్న మీ హాఫీసులో అంతా మిమ్మల్ని చూసి నవ్వు తారా? నవ్విన నాప చేసే పండుతుందిలెండి. సబ్బెట్టి 'మొహం కడు క్కురండి పవుడరు రాస్తాను. నా పెట్లో లవండర్ పోసి మడత పెట్టిన ఘుమ ఘుమలాడే రుమాళ్ళున్నాయి. అవన్నీ మీకిస్తాను. టెర్లిన్ స్లాకు వేసుకుని కొత్త నైలాన్ సాక్స్ వేసుకుని పులన్ పాంటు తొడుక్కుని సైకిల్ ట్రింగు ట్రింగు మనిపించుకుంటూ రాజకుమారుల్లా ఆఫీసు కెళ్ళరుగాని. మీ కిష్టమైన ఢాం ఢాం కుస్తీ పట్ల గూఢచారి సినిమా

కెళ్దాం రేపు సాయంత్రం. నా కింగ్లీషు సినిమా చూపించి కథ చెబ్దురు గాని. ముద్దులూ గుద్దులూ చూసొచ్చి పేకాట ఆడుకుందాం. కొత్త పేక తెప్పించాను. సబ్బు బిళ్ళ పెట్టెలో నయా పైసలు పది పైసలు ఐదు పైసలు చిల్లర అట్టే పెట్టాను. అప్పుడు పేకాటలో డబ్బులన్నీ మీరే గెల్చుకుందురుగాని. మన పెళ్ళి యానివర్సరీకి కొన్న మీ కిష్టమైన నైలక్సు చీర కట్టుకుని వస్తా. తల్లో పూలచెండు మీ చేతుల్తో మీరు పెట్టి, జర నాజెం చెప్పి. చెవిలో ముచ్చటైన కబుర్లు చెబుదురుగాని. మన పిల్లలకు నీళ్ళోసి దుస్తులు తొడిగి మీ దగ్గర కూర్చోపెట్టుకుని పుస్సీ కేట్- పుస్సీ కేట్- డింగ్ డాంగ్ బెల్ ట్వింకిల్ ట్వింకల్ లిటిల్ స్టార్ చెబుదురుగాని. పిల్లల ఆటలూ పాటలూ ముద్దులూ మురి పాలూ చూసుకుంటూ వాళ్ళ కళ్ళల్లోని రేపటి ఆశల తళతళలను చూస్తూ మీ హాఫీసూ ఉజ్జోగమూ. దిక్కుమాలిన కాగితాలు. గాడిద చాకిరీ కోర మీసాల రుసరుసలు, డిపార్టుమెంట్లు పరీక్షలూ అన్నీ మర్చిపోదురుగాని. ఏది నవ్వండి. నా రాజా! ఇస్పేటాస్ లాగున్నారు. పూలతోటలాటి మన సంసారంలో ఆకులో ఆకులా పూవులో పూవులా కలిసిపోక దిగు ళ్ళెందుకండీ! దిగుళ్ళు - బెంగ గుండె. పూల కుండీ లాటిది మీ మనసు నాకు తెలీదూ? పోయిన పరీక్ష పోతే పోయిందిగాని మళ్ళీ చదవకండి ఆ దిక్కుమాలిన పుస్తకాలు - అందులో ఏముంటాయో నాకు తెలుసు. కొంపలుతీసే రూల్సుంటాయి. అన్నీ చెయ్యకూడని పన్లే రాసుంటాయి. గవర్నమెంటువారి నీతులుంటాయి. ఎక్కాలుంటాయి. లెక్క లుంటాయి. చిన్నప్పుడెప్పుడో చదువుకున్నారు. అన్నీ జ్ఞాపకముంటాయా -శాస్త్రిలూ చట్టుబండలూ కంఠతాపడుతూ కూర్చుంటే ఇంట్లో పెళ్ళాం బిడ్డలే పైపోవాలి? పరీక్షల్ట పరీక్షలు! అయినా మీకు తెలీదు. మీరమా యకులు. ఈ పరీక్షలన్నీ ఫేలవడానికే పెడ్తారట. మీరు ఫేలవందే ఆ హాఫీసరు గాడి గొప్ప మండిపోవడం ఎలాగ? అంతలేసి లావు పుస్త

కాలు మోసుకుంటూ తిరిగినందుకన్నా మిమ్మల్ని ప్యూను జేయొచ్చునేఁ? మీకేవండి మీ రాత ముత్యాలకోవ. నాకు రాసిన ఉత్తరాలన్నీ పట్టిగెళ్ళి ఆ హాఫీసరుగాడి మొహాన తగలేసి చూపించండి. మీ దస్తూరీ ఎంత బావుంటుందో తెలిసొస్తుంది మీకు రాసిన కవిత్వం బాగుందని మెచ్చుకున్నాడన్నారు - హాఫీస రొచ్చినప్పుడు పద్యాలూ. వెళ్ళినపుడు పద్యాలూ రాసి తగలేశారుగా! పటం గట్టించి పట్టుగెళ్ళి చూపించండి. కవిత్వాలు బాగున్నాయన్నవాడు మళ్ళీ పరీక్ష ఎట్లా ఫేలుచేశాడు? చెప్పులు మోయ లేదని గావల్ను - మీకేం ఖర్మండీ! చేస్తే "నీ పాద కమల సేవయు అన్నట్లు మీ సేవ నేనూ నా సేవ మీరూ- అంతేగాని ఈ "అధికార దుర్మదాంధుల సేవలు మానెయ్యండి ఉద్యోగం పోతుందంటారా. నా మాటలు వింటే - నా మాటలు వింటే మీ కసలు ఉద్యోగం చేయవలసిన ఖర్మే పట్టేదికాదు. బట్టలకొట్టు పెట్టుకున్నా బ్రతికి పోయ్యేవాళ్ళం. చీరలు, జాకెట్లు, లాన్లు బెర్లిన్లు. మన వస్త్రాలయం పెడితే మనకొట్టు రంగు రంగుల దుస్తులతో కలకలలాడి పోయేది కాదూ? ఏంవీ అలా తెల్లమొహం వేస్తారూ? వ్యాపారం మీ వంటికి సరిపడదూ? పోనీ సినిమాల్లో చేరినా ఈ పాటికి హీరో అయిపోయి పెట్రోమాక్సులైటులా వెలిగి పోయేవారు కాదూ? మీరు సినిమాల్లో చేరాల్సిందండి. అప్పుడు మీరుకూడా ఏ నాగేశ్వరావులానో, రామారావులానో పెద్ద హీరో" అయిపోయి ఏ గోడమీద చూసినా, ఏ పుస్తకం తెరిచినా మీ బొమ్మే.... అప్పుడీ హాఫీసరుగాళ్ళు మిమ్మల్ని చూడ్డంకోసం టిక్కెట్లు కొనుక్కుని హాల్లో కూర్చునేవారు, మీరువస్తే జనం తొక్కుకుని చచ్చేవారు. పోలీసులచేత లాఠీదెబ్బలు తిని. హమ్మయ్య! నవ్వుతున్నారు- గుడ్! మొత్తానికి నవ్వించాను మీకు సినిమాలెందుకండి హాయిగా నేతిగారెలు, పులిహోరా చేస్తాను. కూర్చుని తినండి. అబ్బో- సినిమా పాటలొస్తున్నాయి రాజావారికి.

"ఓ మరదలా నా మదిలో
పొంగే ప్రేమ వరదలా."

అపండి ఇలాంటి సినిమాపాటలు బెడ్రూంలో పాడ్డానికి వీల్లేదు. మరదలేమిటి? పెళ్ళాం మీకు మరదల్లా కనిపిస్తోందా? వరదలన్నారు నయం. బురదలన్నారు కాదు. "ప్రేమవరదలూ ప్రేమబురదలూ దిగండి! దిగండి! మంచంమీంచి. చిన్న పరీక్ష ప్యాసుకాలేకపోయారు? వచ్చే ఇంక్రిమెంటు చెడగొట్టుకున్నారు. మంచం దిగే అప్పుడుకూడా నెపోలియన్లా ఆ టీ వి ఎందుకండి? దుప్పటి మార్చి వేస్తాను. కాఫీ కాఫీ అని అల్లా అరుస్తారుకదా! పరీక్షలో కాపీ కొట్టలేక పోయారండీ? కాపీ అంటే మీ కిష్టమేగా- పరీక్షపోయిన బాల రాజా! నిరాశగూలిపోయితివా, చెలియా కనరావా, అని పాడుకోండి, అయితే నేనే కారణమా—

నన్ను చూస్తూ పరీక్ష ఫేలయ్యారా?

"ఇటీజ్ ఉమెన్ దట్ సెడ్యూస్ అఫ్ మేన్ కైండ్. ఆ ముక్కే మీరూ అంటారా? మీ పరీక్ష పోవడానికి జవరాలిపైటచెరగే కారణం అంటారా? నో వెరీ సారీ. ప్చ్:

(మొగుడు పరీక్ష ఫేలయిన రాత్రి)